# అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

సమాచారంతో ఈ నాయకుడు స్థానికంగా ఉన్న కొందరు పేద దళిత ప్రజలద్వార అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నమైతే చేపట్టాడు. ఈ క్రమంలో అధికారులు ఈ స్థలం ప్రభుత్వ స్థలం కనుక దీనిని స్వాధీన పరుచుకునేందుకు ఉన్నత అధికారులు ఆదేశాలు ఉన్నాయని ఎవరైనా గాని అడ్డుపడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించడంతో కొంత హైడ్రామా మధ్య మిన్నగుండిపోయారు.

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ గతంలో....** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి రేణిగుంట మండల పర్యటనల నేపథ్యంలో తరచూ మాట్లాడుతూ స్థానికంగా కొందరు భారీగా భూ కబ్జాలు పాల్పడుతున్నారని అటువంటివారిని ప్రజలు ఎవరు నమ్మద్దని, భూములు తక్కువ ధరలకు ఇంటి స్థలాలు ఇప్పిస్తామ మోసాలకు పాల్పడుతున్నారు. అలా చెప్పి ప్రభుత్వం భూములను కబ్జా చేసి పేద ప్రజలు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ప్రజలు ఎవ్వరు కూడా మోసపోకండి అని ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నికల అనంతరం రాబోయేది కూటమి ప్రభుత్వము అని అప్పుడు అర్హులైన ప్రతి ఒక పేదవాడికి తప్పనిసరిగా ఇళ్ల పట్టాలు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు.



**స్థానిక పట్టణ ప్రజలు...** ఈ పట్టణ అధ్యక్షుడు ఈ ప్రాంతంలోనే కాకుండా రేణిగుంట మండలం పరిసర ప్రాంతాల్లో పలు చోట్ల భారీగా భూ కబ్జాలు చేపట్టాడని వీటితోపాటు మిగిలిన ప్రాంతాల్లో కూడా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వాటిపైన కూడా తగు చర్యలు తీసుకొని ఇల్లు లేని పేదలకు పంచి పెట్టాలని స్థానిక పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజలకు చేరువగా ఉండే శాఖ రెవెన్యూ శాఖ

(మొదటిపేజీ తరువాయి)

సమర్ధవంతంగా పనిచేస్తుందన్నారు. అన్ని శాఖలకంటే రెవెన్యూ శాఖ చాలా ముఖ్యమైనదని, దాని ప్రాముఖ్యతను పెంచాల్సిన అవసరం రెవెన్యూ సిబ్బందిపైన ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా కంప్యూటర్ పైన నైపుణ్యం పొందడం వలన వారి పనితనం పెంచుకోవచ్చు అన్నారు. రెవెన్యూ సిబ్బంది ఇంకా బాగా పని చేసి శాఖకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రెవెన్యూశాఖలో ఉత్తమ సేవలందించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులను శాలువాతో ఘనంగా సత్కరించి, మోమెంటోలు అందజేశారు. డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజలకు అందించే సేవల రివ్యూల కోసం రెవెన్యూ దినోత్సవం కార్యక్రమాలను క్రమతప్పకుండా జరుపుకోవాలన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించడంలో వీఆర్వోలు పాత్రముఖ్యమైనది. రెవెన్యూ శాఖ సిబ్బంది డ్రాఫ్టింగ్, చట్టాలు గురించి అవగాహన చేసుకుని శాఖఅభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మురళీ, ఏపి రెవెన్యూ అసోసియేషన్ సెక్రటరీ గోపీనాథ్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ గంగయ్య, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు, కలెక్టరేట్ లోని రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# రాయవరం అటవీ ప్రాంతంలో 13ఎర్రచందనం దుంగలు స్వాధీనం

(మొదటిపేజీ తరువాయి)

చెందిన శరత్ కుమార్ రవి (23), అదే జిల్లా అనైకట్టు తాలూకాకు చెందిన దేవరాజ్ గోవిందస్వామి (27)లుగా గుర్తించారు. వీరిని విచారించగా, పారిపోయిన వారితో పాటు ఇంకా 12మంది స్మగ్లర్లు ఉన్నట్లు తెలిసింది. దీంతో వీరిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు. సీఐ సురేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో అటవీ శాఖకు చెందిన డీఆర్ఓ రమేష్ బాబు, ఎఫ్‌బీఓ లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు. ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బందికి ఎస్పీ శ్రీనివాస్ రివార్డులను సిఫారసు చేశారు.

# సర్వీస్ రోడ్డుపై వర్షపు నీరు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఎన్‌హెచ్ ఫోర్ జాతీయ రహదారి పనులు చేపడుతున్న వారు సర్వీస్ రోడ్ల నిర్లక్ష్యం వహించడం వలన వచ్చిన వర్షపు నీరు ఎటు వెళ్లలేక రోడ్డుపై ఉండడంతో ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఆర్‌ఆర్ పారడైజ్ హెూటల్ వద్ద వర్షపు నీరు సర్వీస్ రోడ్డుపై ఉండడం వలనప్రజల్లో తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఇదేవిధంగానాగ మంగళం వద్ద ఉన్న సర్వీస్ రోడ్ లో కూడా వర్షపు నీరు నిల్వ ఉండడం విధితమే సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు మోటార్ ద్వారా నీటినితరలిస్తుంటారు. అదేవిధంగా ఆర్‌ఆర్ పేరడైజ్ హెూటల్ వద్ద కూడా నీటిని బోరు మోటర్ ద్వారా తరలించాలని ప్రజల కోరుతున్నారు.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని గూడూరు ఒకటవ పట్టణ సీఐ పాపా రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన, మద్యం త్రాగి వాహనాలు నడిపిన అట్టి వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. అనంతరం గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ నందు, రైల్వే పార్సెల్ ఆఫీసు ,రైల్వే స్టేషన్ బొగ్గుల దిబ్బ పిఎస్ఆర్ పార్కు ,సాధుపేట తదితర పరిసర ప్రాంతాలలో స్థానికుల సహాయంతో పరిసరాలను శుభ్రం చేశారు.



# ఉపాధి హామీ కూలీలకు కొలతలుపై అవగాహన కల్పించాలి

## ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సీవీ శ్రీనివాస ప్రసాద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం అమూడూరు పంచాయతిలో జరుగుతున్న పెర్క్యులేషన్ పాండ్ పూడిక తీత పనులను ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సివి. శ్రీనివాస ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి కూలీలతో మాట్లాడుతూ 10 మంది కూలీలు ఒక గ్రూప్‌గా ఏర్పడి 3గురు కూలీలు గడ్డపార పని, 3గురు కూలీలు పారతో బుట్ట గిన్నెలుకు మట్టి పోస్తూ, 4 గురు కూలీలు బుట్ట గిన్నెలులో మట్టిని మోస్తూ రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 300 రూపాయలు రోజువారీ వేతనం పొందుతూ, వారానికి 1800 రూపాయలు, 100 రోజులుకి రూ.30వేలు ఒక ఆర్థిక సంవత్సరంలో వేతనం లూ పొంది కుటుంబం ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవాలని పథక సంచాలకులు వారు తెలియజేశారు. అదేవిధంగా రైతులు బోర్లు, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం ఫాండ్ లూ తవ్వి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. సిబ్బందితో మాట్లాడుతూ ఈరోజు మండలం మొత్తం మీద 1553 మంది కూలీలు మాత్రమే పని చేస్తున్నారని సోమవారం కి 3700 మంది కూలీలను పనిలో పెట్టాలని ఆదేశించారు.

**రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు...** నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ, సపోటా కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు,మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టి నందుకు ఆర్థిక ప్రయోజనాలు కలిపించడం జరుగుతుంది, కావున రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవలసినదిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సివి.శ్రీనివాస ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.సరిత, అదనపు కార్యాక్ర మాధికారి అవిలాల దేవరి, సీడీసిఎల్ ఆర్పి చంద్రశేఖర్ రాజు, జూనియర్ ఇంజనీర్ పాంజాడ బాలాజి రావ్, బి.ఎఫ్.టి వేంకటాద్రి, అమూడూరు ఫీల్డ్ అసిస్టెంట్ రవి చంద్ర, పాండు, చందు, కూలీలు పాల్గొన్నారు.



# అన్నంలో జెర్రీ...

**తిరుపతి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్:**

స్థానిక లీలా మహల్ సమీపంలోని పిఎస్ 4 హెూటల్లో భోజనం చేసేందుకు ఓ వ్యక్తి వెళ్లాడు. అన్నం ఆర్డర్ ఇచ్చాడు. అన్నం తింటుండగా ఆ అన్నంలో జెర్రీ ఉన్నట్లు గుర్తించాడు. వెంటనే ఆ అన్నాన్ని తినడం ఆపేశాడు. ఈ విషయాన్ని పిఎస్4 నిర్వాహకులకు ఫిర్యాదు చేశాడు. వారి నుండి సరైన సమాధానం రాకపోవడమే కాక బాధితుడు రాజశేఖర్‌పై పిఎస్4 నిర్వాహకులు సిబ్బంది తిరగబడ్డారు. దీంతో బాధితుడు రాజశేఖర్ అన్నంలో పడిఉన్న జెర్రీతోపాటు ఫోన్ ద్వారా వీడియో ఫోటోలు తీసి యూట్యూబ్ ఛానల్, మీడియాకు సమాచారం అందజేశాడు. అంతేకాకుండా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ యువ అవినాష్ రెడ్డికి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మద్దిలేటిలకు ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న మీడియా మిత్రులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, హెల్త్ ఆఫీసర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడి భక్తులకు యాత్రికులకు నగర ప్రజలకు పెడుతున్న భోజనాలను, టిఫిన్ సెక్షన్‌ను పరిశీలించారు. అంతేకాకుండా కిచెన్ రూంలో వంట చేస్తున్న వస్తువులను పరికరాల శుభ్రతను చూశారు. అయితే వారికి నమ్మశక్యంగానే కుళ్లిపోయిన, పాచిపోయిన వస్తువులు కూంగాయలను చూసి ఆశ్చర్యపోయారు. వెంటనే హెూటల్ నిర్వాహకలను పిలిపించి హెచ్చరించారు. అక్కడ పరిశీలించిన వస్తువులన్నింటినీ ల్యాబ్‌కు పంపించి ల్యాబ్ ద్వారా వచ్చిన స్టేట్మెంట్ ప్రకారం పిఎస్ 4 యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



వారు మీడియాతో మాట్లాడుతూ తిరుపతి తిరుమల పుణ్యక్షేత్రంలో యాత్రికులకు భక్తులకు, నగర ప్రజలకు మంచి ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అంతే కాకుండా ఎక్కడైనా అపరిశుభ్ర వాతావరణంలో కుళ్ళిపోయిన పాసిపోయిన భోజనాలు పెడితే తగిన చర్యలు తీసుకుంటామని అంతే కాకుండా పెద్ద మొత్తంలో అపరాధ రుసుం వసూలుచేస్తామని హెచ్చరించారు. హెూటల్ పరిశుభ్రంగా ఉండేవరకు హెూటల్ సీజ్ చేస్తామని తెలియజేశారు.

## అనుపల్లి సచివాలయంలో ప్రోటోకాల్ ఫొటోస్ ఏర్పాటు



**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుపల్లి గ్రామసచివాలయంలో ప్రోటోకాల్ ఫొటోలను స్థానిక టిడిపి నాయకులు ఏర్పాటు చేశారు. గురువారం గ్రామ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్, స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) ఫోటోలను పంచాయతీ కార్యదర్శి భువన అనుమతితో ఏర్పాటు చేశారు. స్థానిక టిడిపి యూత్ నాయకులు బండి విజయ్ కుమార్ రెడ్డి, బొడ్డు మధు రాయల్‌లు సొంత నిధులతో తయారు చేయించిన అభిమాన నాయకుల ఫోటోలను మండల తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, సింగల్ విండో కార్యాలయాలలో మండలం నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకా దేవరాజులు, బొడ్డు సోము రాయల్, బోడి రెడ్డి పురుషోత్తం రెడ్డి, తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి, పంతల వెంకటేష్ నాయుడు, గుర్రం దేవరాజు రెడ్డి, ఆరిపల్లి సిద్దయ్య యాదవ్, ఎద్దుల సుబ్రహ్మణ్యం రెడ్డి, పచ్చార్ల జగదీష్, పి చిట్టిబాబు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకు పాదయాత్ర

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని చౌడిరెడ్డిపల్లి పంచాయతీకి చెందిన బత్తనపల్లి మిట్టమీద కురప్పల్లి చౌడిరెడ్డి పల్లి గ్రామాలకు చెందిన 110 మంది తిరుమలకు పాదయాత్రగా గురువారం ఉదయం బయలుదేరి వెళ్లారు. వెంకటేశ్వర స్వామి భక్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా కాలినడకన తిరుమలకు మా గ్రామస్తులందరూ వెళతామని గోవింద నామస్మరణలతో పండరి భజనలతోమూడు రోజులపాటు మాయాత్ర కొనసాగుతుందని తిరుమలకు ఆదివారం చేరుకుంటామని మా సొంత ఖర్చులతో మా గ్రామస్తులు అందరూ కలిసి చందాలు వేసుకొని దారి పొడవునాఖర్చులకు వాడుకుంటామనితెలిపారు. ప్రతి సంవత్సరం వర్షాలు బాగాపడి పంటలు బాగా పండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ శ్రీనివాసుని ప్రార్థిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌడిరెడ్డిపల్లి, బత్తనపల్లి, కురపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఈఓ పాఠశాలల తనిఖీ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎం.పీ యూపీఎస్ పాతపేట ఉర్దూ, ఎంపీపీ గొబ్బిళ్ళ కోటూరు పాఠశాలలను ఎంఈఓ లీలారాణి తనిఖీ చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ ముఖ్యమైన సూచనలు ఉపాధ్యాయులకు ఇవ్వడం జరిగిందన్నారు. పాఠశాలల పునః ప్రారంభమైందని కాబట్టి విద్యార్థులకు తగిన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ప్రధానంగా త్రాగడానికి మంచి నీరు, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. కాబట్టి విద్యార్థులను సురక్షితంగా ఉండే తరగతి గదులు చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా లాస్ట్ ఇయర్ కొన్ని పాఠశాలలో స్కూల్ ఇన్స్పెక్షన్ జరిగిందని కాబట్టి మిగిలిన పాఠశాలలో అతి త్వరలో ఇన్స్పెక్షన్ జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అకాడమిక్ సంబంధించిన అన్ని రికార్డ్స్ లతో పాటు డైరీ,లెసన్ ప్లాన్, సకాలంలో సిలబస్ పూర్తి చేయడం విద్యార్థుల యొక్క స్టాండర్డ్స్ మొదలైన విషయాలలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓతో పాటు సి ఆర్. ఎం.టి గీతా తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు అడ్వకేట్ జనరల్‌తో రెడ్డి వారి గురవారెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు నూతన అడ్వకేట్ జనరల్‌గా నియమితులైన ప్రముఖ న్యాయ కోవీదులు సీనియర్ న్యాయవాది దోమలపాటి శ్రీనివాస్ పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా రాష్ట్ర హైకోర్టు వారి చాంబర్‌లో తెలుగుదేశంనేత రెడ్డి వారి గురువారెడ్డి శ్రీకాళహస్తి శేష వస్త్రంతో సత్కరించి శ్రీకాళహస్తి తీర్థ ప్రసాదాలు. తిరుమల మహా ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాసన సభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌ని ఆంధ్రప్రదేశ్ శాసన సభలో వారి చాంబర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా నవీన్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బిజెపి రాష్ట్ర నాయకులు నవీన్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం బిజెపి టిడిపి జనసేన శ్రేణులు, ఆయన అభిమానులు, అనుచరులు ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా నాయకులు విచ్చేసి ఆయనకు పుష్పగుచ్చాలు దుశాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన అనచరులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా దాదాపు 1000 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్, టిడిపి నేత భువన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజల కోసం పోరాటం చేస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న నవీన్‌కుమార్ రెడ్డికి వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, కార్పొరేటర్ డాక్టర్ ఆరని సంధ్య, టిడిపి నేతలు కృష్ణయాదవ్, ఆనంద్‌బాబు యాదవ్, వెంకట, సురేష్ పాల్గొన్నారు



## ప్రారంభమై నెలలు గడుస్తున్నా తెరుచుకోని సచివాలయం

### ప్రజాధనం దుర్వినియోగమంటున్న స్థానికులు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చాలా వరకు సచివాలయాలు ప్రారంభమయ్యాయి. ఐతే పెద్దయల్లకుంట్ల సచివాలయం ప్రారంభమై నెలలు గడుస్తున్ననూ ఇప్పటికి తెరుచుకోలేదు. పెద్దయల్లకుంట్ల గ్రామానికి సచివాళయానికి దాదాపు మూడు కిలోమీటర్లు దూరం ఉన్నది. ఐతే ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు సచివాలయం తెరుచుకోలేదని స్థానికులు అంటున్నారు. పంచాయతీ హెడ్ క్వాటర్ నుండి సచివాలయానికి వెల్లాలంటే బస్సుఎక్కాల్సిందే. ప్రజాధనం దుర్వినియోగం చేశారని, అదేదో ఇక్కడ కట్టే బదులు పెద్దయల్లకుంట్ల గ్రామంలో కట్టిఉంటే ప్రజలకు ఉపయోగపడేదని, పంచాయతీ ప్రధాన గ్రామం నుండి మూడు కిలోమీటర్ల దూరం లో కట్టాల్సిన అవసరం ఏముందని ప్రజలు అంటున్నారు. సచివాలయం ప్రారంభమై నేటికి ఆరు నెలలు దాటిందని, అక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయే గాని ఒక అధికారి కూడా హాజరుకావడం లేదని ప్రజలు వాపోచున్నారు. ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే పెద్దయల్లకుంట్ల నుండి మండల కార్యాలయం చౌడేపల్లి దగ్గరగా ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు మండల కార్యాలయానికి వెళుతున్నారు. కావున సంబందిత అధికారులు వెంటనే నిరుపయోగంగా ఉన్న సచివాలయాన్ని ఉపయోగం లోనికి తీసుకొని రావలెనని స్థానికులు కోరుచున్నారు.




## సేవ్ వాటర్‌పై అవగాహన

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పర్యావరణ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా చౌడేపల్లి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల (తెలుగు) నందు సేవ్ వాటర్‌పై అవ గాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా పంచాయతీకార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రతిఏటా జూన్5న జరుపుకుంటామని, ఐతే వారోత్సవాలలో భాగంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన, అడవులను నరికి వేయడం వలన, చెట్లను పెంచక పోవడం వలన వర్షాభావం తగ్గుతుందని, కావున ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి కేశవరెడ్డి, సచివాలయ కార్యదర్శి జగదీష్, ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా రెవెన్యూ దినోత్సవం

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రెవెన్యూ దినోత్సవంను పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్ నందు రెవెన్యూ అసోసియేషన్ కలెక్టరేట్ యూనిట్ తరపున రెవిన్యూ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి. పుల్లయ్య, కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్లు, రెవెన్యూ అసోసియేషన్ కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్ పార్థసారథి సెక్రటరీ హేమాద్రి రాజు, ట్రెజరర్ మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.





## మంత్రి కొల్లు రవీంద్రకు టీడీపీ నేతల శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు టీడీపీ నేతలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. గురువారం శ్రీవారి దర్శించుకుని రేణిగుంట విమానాశ్రయా నికి చేరుకున్న మంత్రికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి పుష్పవతి యాదవ్ ఆధ్వర్యంలో ఆనంద యాదవ్ బీజీ కృష్ణ యాదవ్‌లు కేక్ కట్ చేసి మంత్రికి అందజేసి ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి సన్నిధిలో తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు

### శ్రీకాళహస్తి డీఎస్పీ, మున్సిపల్ కమిషనర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మద్యం బాబులపై ఉక్కు పాదం మోపమని పోలీసులకు ఆదేశాలు జారీ చేయడంతో ఈ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్, శ్రీకాళహస్తి పట్టణం మద్యం బాబులు ఎక్కువగా మద్యం సేవించే బహిరంగ ప్రదేశాలను గుర్తించి డీఎస్పీ ఉమామహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. అక్కడ తాగి పడేసి ఉన్న మద్యం బాటలను, పురపాలక సంఘం సిబ్బందితో శుభపరిచి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ నెంబర్లతో కూడిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తిలో మద్యం బాబులు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న బహిరంగ ప్రదేశాలను 12 ప్రాంతాలను గుర్తించి పురపాలక సంఘ సిబ్బందితో అక్కడ పడి ఉన్న మద్యం బాటిల్లను శుభ్రపరిచి, ఆ పరిసర ప్రాంతాలను శుభ్రపరచి, మరోమారు ఇక్కడ మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు, ఇకపై పోలీసులు మఫ్టీలో గస్తి నిర్వహిస్తూ మద్యం తాగే మద్యం బాబులను పట్టుకునే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని తెలియజేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు గురువారం శ్రీకాళహస్తి మద్యం బాబులు బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే ప్రాంతాలను గుర్తించి వాటిని తమ సిబ్బందితో మద్యం బాటిల్లను ఎత్తివేసి ఆ ప్రాంతాలను శుభ్రపరచి ఆ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి అక్కడ హెచ్చరిక బోర్డులో ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.



## సర్వభూపాల వాహనంపై శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామిస్వామి అభయం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి 7 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారు సర్వభూపాల వాహనంపై దర్శనమిచ్చారు. సర్వభూపాల అంటే రాజులకు రాజు అని అర్థం. ఈ ప్రపంచాన్ని మొత్తం పాలించే రాజు తానేనని భక్త లోకానికి చాటి చెపుతూ స్వామివారు ఈ వాహనాన్ని అధిష్టించారు. ఈ వాహన సేవలో ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణ బట్టర సూర్య కుమార్ ఆచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చొక్కామడుగు జగనన్న కాలనీ గుట్ట కబ్జా...

### - ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు
### - తహశీల్దార్ ఆల్ఫ్రెడ్



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** చొక్కామడుగు జగనన్న కాలనీ లోని గుట్ట కబ్జాకు గురైన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకున్నది స్థానికుల కథనం మేరకు ఎస్ఆర్ పురం మండలం ముద్దికుప్పం పంచాయతీ చొక్కామడుగు జగనన్న కాలనీ గుట్టను అదే గ్రామానికి చెందిన ఓ వైసిపి నాయకుడు కబ్జా చేసి షెడ్డు నిర్మాణానికి ప్రయత్నించాడు. ఇది తెలుసుకున్న ఎస్ఆర్ పురం మండల తహశీల్దార్ ఆల్ఫ్రెడ్ సంఘటన స్థలానికి చేరుకొని కబ్జాకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు ఇది ప్రభుత్వ స్థలం. ఈ స్థలంలో ఎవరు ప్రవేశించడానికి వీల్లేదు ఎవరైనా ప్రభుత్వ స్థలంలో ఆక్రమించుకోవాలన్నా అనుమతి లేకుండా వేరే ఏదైనా చేయాలన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు అలాగే ఈ బడ నాయకుడు చొక్కా మడుగు జగనన్న కాలనీలో కొంతమందికి ఇంటి పట్టాలు మంజూరైన వారికి ఇంటి స్థలం లేదంటూ వారిపై దౌర్జన్యం చేశాడు. ఆ బడా నాయకుడు చెప్పిందే వేదం గా రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు వత్తాసు పలికి అనేక అక్రమాలకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపించారు. అక్రమాలుపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అసలైన పేదలకు న్యాయం చేయకుంటే అక్రమలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని గ్రామస్తులు తెలిపారు. అనంతరం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సోదరుడు నీది కబ్జా కు గురైన స్థలాన్ని పరిశీలించారు అక్కడున్న తహశీల్దార్‌కు, అధికారులకు పేదలకు న్యాయం చేయాలని, అక్రమాలకు చోటు ఇవ్వకండని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రభాకర్, టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

**శ్రీవారి సేవలో పలువురు ఎమ్మెల్యేలు :** తిరుమల శ్రీవారిని పులువురు ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో టంగుటూరు ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్., వెంకటగిరి ఎమ్మెల్యే కొనగల రామకృష్ణలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితుల వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల వెంకటగిరి ఎమ్మెల్యే కొనగల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు బాగుండాలని కోరుకున్నానన్నారు. అమరావతి అభివృద్ధి చెందాలని, పరిశ్రమలు భారీ స్థాయిలో రావాలని ప్రార్థించినట్లు తెలిపారు.





## మొక్కులు చెల్లింపుకున్న టీడీపీ కార్యకర్త గౌరీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవారికి తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త గౌరీ మొక్కులు చెల్లించుకున్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కావాలని శ్రీవారికి మొక్కుకున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించి నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, అలాగే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి భారీ విజయం సాధించి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గురువారం కలికిరి మండలం గుట్టపాళెం యల్లంపల్లె కు చెందిన టీడీపీ మహిళా కార్యకర్త గౌరీ మోకాళ్లపై తిరుమలకు పయనం అయ్యారు. 4వ సారి సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడం, అలాగే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి భారీ విజయం సాధించడంతో మొక్కులు చెల్లించేందుకు మోకాళ్లపై వెళ్లినట్లు ఆమె తెలియజేశారు. ఈ మేరకు శ్రీవారిమెట్టు నడక మార్గం ద్వారా మోకాళ్లపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు జనార్దన్ గౌడ్, మల్లికార్జున గౌడ్, నిజముద్దీన్, కె.వి.రెడ్డి, మధు రెడ్డి, జ్ఞానమూర్తి, చిట్టి, విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## మహిళా వర్సిటీలో ఎంటెర్ప్రెన్యూర్స్‌పై సెమినార్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం, ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఆక్సిలరేటర్ ఇంక్యుబేషన్ ఆపర్చునిటీస్ ఎర్లీ స్టేజ్ ఎంటెర్ప్రెన్యూర్స్ అంశంపై జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉపాధ్యాయులను ఆహ్వానించారు. విసి భారతి మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యను ముగించిన తరువాత ప్రధానమంత్రి పిలుపుమేరకు జాబ్ ప్రొవైడర్స్ గా తయారు కావాలి జాబ్ సీకర్స్ గా ఉండ కూడదు. అలాగే ప్రధానమంత్రి నిధులతో చాలా విశ్వవిద్యాలయములలో, కళాశాలలో ఇంక్యుబేషన్ సెంటర్స్ ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఇంక్యుబేషన్ సెంటర్ వసతులను ఉపయోగించుకొని ఇంక్యుబేటీస్ గా తయారు కావాలన్నారు. చదువు పూర్తి చేసుకుని వెళ్లిన వారిలో 10% విద్యార్థులు ఆయన ఇంట్రెప్రెనేర్ గా అవ్వాలన్నారు. మహిళా విశ్వవిద్యాలయంలో కూడా ఇంక్యుబేషన్ సెంటర్ డి.ఎస్.టి స్పాన్సర్ టాప్సిస్ ఉన్నాయి. కనుక వీటిని ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి వేలూరు యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీస్ ప్రొఫెసర్ ఎం.రాజశేఖర్ బాబు, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ పి. వెంకట కృష్ణ, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, వీరు ఇరువురు రిసోర్స్ పర్సన్స్ గా ఉండి ఇంక్యుబేషన్ ఆపర్చునిటీస్ కు సంబంధించిన మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా ప్రొఫెసర్ ఎం. ఉషారాణి డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ హెడ్ కే. చందనశ్రీ, ఐఐసి మెంబర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేను బడికి పోతా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** బడి ఈడు పిల్లలు అందరిని బడిలో చేర్పించే కార్యక్రమం. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యావనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారుల వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సమావేశమునకు జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజు దేవరాజులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు.పాఠశాల ఆవాస ప్రాంతాలలో గల బడి ఈడు 6-14 సం:రాలులోపు గల పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ,విద్యార్థుల సంఖ్యను పెంచాలని తెలిపారు. ప్రతి పాఠశాలకు 2024-2025 సం: రానికి సంబంధించి పాఠ్యపుస్తకాలు అందజేయడం జరిగిందని , విద్యార్థులకు అందరికీ పాఠ్య పుస్తకాలను అందించి సకాలంలో పాఠ్యాంశాలను పూర్తి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచి విద్యార్థులు ప్రగతికి దోహదం చేయాలని తెలిపారు పాఠశాల పరిధిలో బడి బయట పిల్లలను గుర్తించి , వారిని పాఠశాలలో నమోదు చేయించాలనీ తగు సూచనలు చేశారు.పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తూ, సబ్జెక్ట్ టీచర్స్ విద్యార్థులకు ప్రత్యేకమైన తరగతులు నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందించే విద్యార్థి కిట్ ప్రతి విద్యార్థికి అందించాలని అందులో భాగంగా స్టాక్ పాయింట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కార్వేటినగరం సందర్శించి విద్యార్థులకు అందించే షూ సైజును, నాణ్యతను పరిశీలించడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవ్వాలని అలాగే ముందస్తు విద్యా ప్రణాళికను ఏర్పాటు చేసుకుంటూ విద్యాబోధన చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ ,మనోజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీవారి భక్తులకు ముఖ్య గమనిక

# శ్రీవారి మెట్టు నడక మార్గంలో స్కాన్ చేసిన టోకెన్లు ఉంటేనే శ్రీవారి దర్శనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరుడు కొలువైన దివ్య క్షేత్రం తిరుమల. శ్రీవారి దర్శనార్థం దేశవిదేశాల నుంచి భక్తులు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు. స్వామి వారి దర్శన భాగ్యం కొరకు ఎన్నో వ్యయ ప్రయాసలు కుర్చీ స్వామి వారిని సేవిస్తారు. ఇక చాలామంది భక్తులు నడక మార్గం గుండా తిరుమలకు చేరుకొని మొక్కులు చెల్లించుకోవడం అనవాయితీ. ఇలా నడక మార్గం వెళ్లే భక్తులకు దివ్య దర్శనం టాకెన్స్ జారీ చేస్తుంది టీటీడీ. గతేడాది ఆగస్ట్ మాసంలో లాక్షిత అనే చిన్నారిపై చిరుత దాడి చేసి హతమార్చిన అనంతరం టాకెన్స్ జారీ ప్రక్రియలో టీటీడీ కీలక మార్పులు తీసుకొచ్చింది. దివ్య దర్శనం టొకెన్స్‌కు వెరిఫికేషన్ ఉంటుంది. టోకెన్స్ పొందిన అనంతరం నడక మార్గం మధ్యలో ఒకసారి టికెట్లను తానికి చేస్తారు. అనంతరం దివ్య దర్శనం క్యూలైన్‌లో మరోమారు చేయడం అనవాయితీ. అయితే చిరుత సంచారం అనంతరం టీటీడీ స్కానింగ్ విధానానికి స్వస్తి పలికింది. దీంతో నడక మార్గం వెళ్లే భక్తులకన్నా రోడ్డు మార్గం గుండా వెళ్లే భక్తులు వినియోగించుకుంటున్నారన్న వాదనతో టీటీడీ పాత విధానాన్ని అమలు చేసింది. శ్రీవారి మెట్టు మార్గంలో 1200వ మెట్టు వద్ద దివ్య దర్శనం టోకెన్ స్కానింగ్‌ను టీటీడీ పునఃప్రారంభించింది.



ఇందుకు సంబంధించిన ట్రయల్ రన్ గురువారం నిర్వహించారు. శ్రీవారి మెట్టు వద్ద దివ్య దర్శనం టోకెన్లు తీసుకున్న భక్తులు శుక్రవారం నుండి విధిగా 1200వ మెట్టు వద్ద స్కానింగ్ చేయించుకోవాలి. లేకుంటే గతంలో ఆచరణలో ఉన్నట్లుగా దివ్య దర్శనం టోకెన్లు కలిగి స్కాన్ చేసుకోని భక్తులను దర్శన క్యూ లైన్లలో అనుమతించరు. కావున భక్తులు ఈ మార్పును గమనించి తదనుగుణంగా దర్శనానికి రావాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తుంది.

## పల్లకి సేవలో ఊరేగిన ద్రౌపతిదేవి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని చవట గుంట మహాభారతం ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి పల్లవి సేవలో ఊరేగారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పల్లకిలో ద్రౌపతి అమ్మవారు నాలుగు మాడల వీధుల్లో ఊరేగదంతో భక్తులు హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పల్లకి సేవ అత్యంత వైభవంగా జరగడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పులకరించారు. ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.



పల్లకిలో ఊరేగుతున్న అమ్మవారు

## మంత్రికి జగన్నాథం శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురు వారం మంత్రి కొల్లు రవీంద్రను తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారిక సమితి సభ్యులు జగన్నాథం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.





## మంత్రులకు నరసింహ యాదవ్ శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నూత నంగా పదవి బాధ్యతలు స్వీకరించిన పలువురు రాష్ట్ర మంత్రులకు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్ల మెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు గురు వారం విజయవాడలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించి అభినందన తెలిపారు. మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంచి పేరును తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.



# ఈవీఎంలు మార్చి బిజెపి అధికారంలోకి వచ్చింది

- నల్ల చట్టాలతో ప్రజాస్వామ్యం మార్పుకు యత్నం
- రాజ్యాంగ రక్షణకై బాబు ప్రశ్నించాలి
- కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ డిమాండ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రిమోట్ ఆపరేటింగ్‌తో ఈవీఎంలను మార్చి బీజేపీ అధికారంలోకి రావడం సిగ్గుచేటని కేంద్ర మంత్రి డాక్టర్స్ చింతామోహన్ ఆరోపించారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి కుమ్మకై ఈవీఎంల ట్యాపరింగ్ చేసి అధికారంలోకి వచ్చిందనీ ఈవీఎంల ట్యాపరింగ్ గురించి ప్రపంచంలో గొప్ప సంపన్నుడైన మస్క్ చెప్పింది వాస్తమన్నారు. 2019లో కూడా సుమారు 110 స్థానాల్లో బీజేపీ ఈవీఎంలను మార్చి అధికారం చేజిక్కిందుకుందని, 2024 ఎన్నికల్లో కూడా కొన్ని స్థానాల్లో ఈవీఎంలను ట్యాపరింగ్ చేసిందన్నారు. ప్రస్తుతం ఇండియన్ పీనల్ కోడ్ మార్పుతో మూడు నల్లచట్టాలను జూలై 1 నుంచి అమలు చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. నల్లచట్టాలతో పటిష్టమైన భారతరాజ్యాంగం ప్రమాదంలో పడే పరిస్థితి ఉందన్నారు. ఎన్డీఏ తెచ్చిన నల్ల చట్టాల్లో ఏ కేసుకు ఏసెక్షన్ వర్తిస్తుందో న్యాయవాదులకే తెలియడం లేదన్నారు. నల్లచట్టాల అమలు నిలిపివేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సైతం కేంద్రానికి లేఖ రాశారన్నారు. అయితే ఎన్డీఏతో జతకట్టిన టీడీపీ అధినేత చంద్రబాబు దీనిపై స్పందించి నోరు మెదకపోవడం దుర్మార్గమన్నారు.



అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కూలిన సమాధుల పరిశీలన చేయుడం, అమరావతిని సందర్శించడం వంటి మానుకొని రాజ్యాంగ పరిరక్షణపై తక్షణం స్పందించాలన్నారు. నీటి పరీక్ష పేపర్ లీక్ కారణంగా విద్యార్థులు చాలా మంది నష్టపోయారని తెలిపారు. నీట్ వంటి పరీక్షను రద్దు చేసి తిరిగి పాత విధానంలో పరీక్షలు నిర్వహించాలన్నారు. పత్రికా రంగానికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి రామోజీరావు అని, ఆయన్న విగ్రహాన్ని తిరుపతిలో ఏర్పాటుకు వ్యక్తితంగా తాను కృషి చేస్తానన్నారు. త్వరంలో రామోజీరావు మెమోరియల్, లెక్చరర్ ఏర్పాటుతో ఒక కమిటీ వేసి తద్వారా ఎంపికైన ఉత్తమ జర్నలిస్టులకు ఆవార్డులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు యార్లపల్లి గోపి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ రవి, శాంతి, తేజవతి, కుమార్ పాల్గొన్నారు.

## గుడివంక ఆలయ కమిటీ ఏర్పాటు....

**గుడిపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర కూడలికి ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం కొలువై ఉన్న గుడి వంక ఆలయానికి తాత్కాలిక ఆలయ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు బాబు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో దేవాలయలు అభివృద్ధికి తమ ప్రియతమ నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక చొరవ తీసుకొని గతంలో ప్రతి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించి ఆలయ అభివృద్ధికి తోడ్పడ్డారని గుర్తు చేశారు. మూడు రాష్ట్రాల ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించే శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయానికి ఆనాడు నారా చంద్రబాబు నాయుడు ఆలయ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల పాటు ఆలయంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ సంవత్సరం ఆడికృత్తిక సందర్భంగా తెలుగుదేశం పార్టీ తిరిగి రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టడంతో తన సొంత నియోజకవర్గంలోని ప్రజలు గర్వించే విధంగా ఆలయ అభివృద్ధితో పాటు ఈ సంవత్సరం ఆడికృతికను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అందువలన ఆలయానికి తాత్కాలిక నూతన కమిటీని ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో బుధవారం నాడు ఆలయ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ,ధర్మకర్తగా గ్రామ పెద్ద ఆర్.



ఆలయ కమిటీ సభ్యులతో మండల అధ్యక్షులు బాబు నాయుడు



చైర్మన్ రామ్మూర్తి

నారాయణ కు అవకాశం కల్పిస్తూ, చైర్మన్ హోదాలో రామ్మూర్తి, పలువురు గ్రామస్తులను కమిటీ మెంబర్లుగా నియమిస్తున్నట్లు మండల అధ్యక్షులు బాబు నాయుడు తెలిపారు. అదేవిధంగా ఆలయం చుట్టూ ప్రహరీ గోడ అభివృద్ధికి, ఆలయం వెలుపల పార్కింగ్ సమస్యలను పరిష్కరించే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా తన అధ్యక్షతన గుడిపల్లి మండల ఆలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని ఆయన తెలిపారు. జూలై నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఆడికృత్తిక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పిటిసి బెట్టప్ప నాయుడు, మాజీ పార్టీ అధ్యక్షులు హేమంబార్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బు,యూత్ అధ్యక్షులు లక్ష్మీపతి,మండల కార్యదర్శి భానుమూర్తి, శినప్ప, ఎస్ ఆర్ చంద్ర, సర్పంచ్ గోపాల్, ఎమ్.ఎల్.రాజగోపాల్, ఆలయ అర్చకులు వీరన్న, చేతన్ కుమార్, గణేష్ పలువురు పాల్గొన్నారు.

## అలరించిన సప్తగిరి సంగీత సప్తాహ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** వేమన విజ్ఞాన కేంద్రం ఆడిటోరి యంలో గురువారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ప్రముఖ సంగీత. కళాకారులు అలపించిన భక్తి సంకీర్త నల గానామృతం ప్రేక్షకులను అల రింపజేసింది. మనోవికస్, అన్నమా చార్య ప్రాజెక్టు కళాకారుల సంయుక్త ఆధ్వర్యంలో యశోదనగర్లోని వేమన విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నిర్విరామ సప్తగిరి సంగీత సప్తాహం గురువారంతో ఐదవ రోజుకు చేరుకుంది. ఈమేరకు అపుపూరి వాగ్గేయకార వైభవం పేరుతో తొలిత శ్రీభద్రా చల రామదాస కీర్తనం. గోష్టిగానం చేపట్టారు. అనంతరం విజయవాడకు చెందిన కేనీ.బ్రహ్మం దనం బృందం, హైదరాబాద్కు చెందిన వారణాశి జ్యోత్న్న బృందం, హైదరాబాద్కు చెందిన సిహెచ్. కృష్ణవేణి బృందం, విశాఖ పట్నలకు చెందిన జి.శారదా సుబ్రమణియం బృందం చక్కటి గానంతో భక్తి సంకీర్తనలను గానం చేసి సభికులను ఆకట్టుకున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 20 మందికి పైగా సంగీత కళా బృందాలు తమ దైన శైలిలలో సుమధురంగా సంకీర్తనలను ఆలపించి ప్రేక్షకులను మైమరిపించారు. అలాగే తిరుపతికి చెందిన కె.శ్రీదేవి శిష్యబృందం ప్రదర్శించిన ఉత్సవ సంప్రదాయ కీర్తనల నృత్యం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. భక్తి సంకీర్తనలను రమణీయంగా గానం చేసి మెప్పించిన సంగీత కళాకారులను నిర్వాహకుడు పున్నమరాజు మురళీ కృష్ణ శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. కాగా ఆరవ రోజు శుక్రవారం సప్తగిరి సంగీత సప్తాహంలో అన్నమాచార్య పద కవితా గుబాలింపు పేరుతో గాత్ర సంగీత కచ్చేరీలు నిర్వహించనున్నారు.



## ఎస్వీయుకు ప్రవాసభారతీయులు ఏసీ వితరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాల ప్రాచ్య పరిశోధన సంస్థకు ప్రవాస భారతీయులు ఏసీ వితరణగా ఇచ్చారు. ఎస్వియు ప్రాచ్య పరిశోధన సంస్థను అమెరికా అట్లాంటా రాష్ట్రంలోని జార్జియాలో ప్రతిష్టాత్మక కంపెనీలు నిర్వహిస్తున్న శ్రీనురెడ్డి సెరినిటీ ఇన్ఫోటెక్, ఉపేంద్ర రెడ్డి, విజన్ ఇన్ఫోటెక్, రాజశేఖర్‌రెడ్డి, సి విజన్ ఇన్ఫోటెక్, ముగ్గురు ప్రవాస భారతీయులు గత నెల 1 తేదీన ఎస్వీయును సందర్శించారు. ఈ సందర్శనలో వారు సంస్థలో భద్రపరచన ప్రాచీన రాతప్రతులను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తాళపత్ర, కాగితప్రతుల్లో నిక్షిప్తం చేసిన జ్ఞానసంపదను, లిపులు, అందమైన అక్షరాలు తీర్చడంలో మన ప్రాచీనులు కనబరచిన నైపుణ్యాన్ని కళ్లారా చూశారు. మన ప్రాచీన జ్ఞానాన్ని సంరక్షిస్తున్న సంస్థ అభివృద్ధికి, నవీనీకరణకు తాము సహకరిస్తామని తెలియజేశారు. ఇచ్చిన మాట మేరకు గురువారం రెండు టన్నుల ఏసి యూనిట్ ను విజయ్ భాస్కర్ రెడ్డి, సుందర్‌లు ద్వారా ఎస్వియు ఓఆర్‌ఐ సంచాలకులు ఆచార్య పిసీ వెంకటేశ్వర్లకు అందజేశారు.


ఆశ్చర్య పిసీ వెంకటేశ్వర్లకు ఏసీ యూనిట్ అందజేస్తున్న దృశ్యం

## నేడు వేదవిశ్వవిద్యాలయంలో యోగా దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిరసిస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం విశ్వవిద్యాలయం పరిపాలన భవనం నందు వేద విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగాసనాలు ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఆచార్య రాణి సదాశివమూర్తి అధ్యక్షతన జరుగుతుందని, యోగ దినోత్సవానికి విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ టీం అల్లాడి మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు.

## విద్యార్థులకు కిట్స్ పంపిణీ


విద్యార్థులకు విద్యా సమాగ్రి పంపిణీ చేస్తున్న బుల్లినేని

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని రాచగున్నేరి పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్, జె.కె స్టిల్స్ అధినేత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు పాల్గొ న్నారు. మొదటగా విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, మూడు జతల యూనిఫాం దుస్తులు, బ్యాగులు, బెల్టులు షూలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు. అలాగే విద్యార్థులు బాగా చదువుకుని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నర్రా చంద్రమౌళి నాయుడు, మునిబాబు, మురళి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు గిరిజ, ఉపాధ్యాయులు లింకన్, శాంతకుమారి, ప్రజాప్రగతి ట్రస్ట్ ఇంచార్జ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమేధా గురు దక్షిణామూర్తి స్వామికి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శ్రీ మేధా గురుదక్షిణామూర్తికి గురువారం సందర్భంగా దక్షిణామూర్తి స్వామికి ఆలయ అర్చకులు కరుణాకరన్ గురుకుల్ గురుదక్షిణ మూర్తిస్వామి వారి సన్నిధానం వద్ద కలశ ప్రతిష్ట ఏర్పాటు చేసి వినాయకుని పూజ, కలిశ పూజ పలు వైదిక క్రతువులను వైభవంగా నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం శ్రీ గురుదక్షిణామూర్తి స్వామివారికి పాలు, పెరుగు, పంచామృతం, చందనం, నారికేళ్ల జలాలతో స్వామివారికి వైభవంగా అభిషేకం నిర్వహించారు. తదుపరి దక్షిణామూర్తి స్వామివారికి పలు రకాల సుగంధ పరి మళ పుష్పాలు, స్వర్ణ ఆభరణాలతో శ్రీ మేధా గురు దక్షిణామూర్తి స్వామివారినిశోభమయంగా అలంకరించి విశేష పూజలు ధూప దీపనైవేద్యాలు సమర్పించారు. వేద మంత్రాలు మధ్య స్వామివారికి 108 దీపాలు పర్వత హారతి,చక్ర హారతి కుంభహారతి మహా మంగళ హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



## చంద్రబాబు నాయుడు సీఎం కావడం శుభ పరిణామం-టిడిపి


పీఎం, సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలను ఆవిష్కరిస్తున్న టిడిపి నేతలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు శుభపరిణామమని రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్ మణిచంద్రా రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పచ్చికాపలం సచివాలయంలో పీఎం, సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ కే చంగల్రాయిరెడ్డి, బూత్ కన్వీనర్ జయరాం రెడ్డి, బూత్ కన్వీనర్లు రాజశేఖర్ వర్మ, హేమ శేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు విజయభాస్కర్, జనసేన నాయకులు శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవితంలో యోగా నిత్య ప్రక్రియగా సాగాలి

### ప్రొఫెసర్ గణేష్ శంకర్ నారాయణ పిలుపు




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సనాతన ధర్మంలోని ఒక భాగమై పూర్వికులు నుంచి నేటి ఆధునిక వరకు ప్రజా ఆరోగ్యానికి పరిపూర్ణ ఆరోగ్య జీవనానికి తోడ్పడే యోగా ప్రతి ఒక్కరూ జీవితంలో నిత్య ప్రక్రియగా కొనసాగాలని మధ్యప్రదేశ్ లోని డా.హరిసింగ్ గౌర్ యూనివర్సిటీ, యోగా విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ గణేష్ శంకర్ నారాయణ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో రెండు రోజులు పాటు తలపెట్టిన అంతర్జాతీయ యోగా సదస్సు గురువారం రంజాన్ ముఖర్జీ ఆడిటోరియంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. యోగశాస్త్రం అనేది భారతదేశ సంపత్తిలో ఒకటిఅని, యోగ ప్రక్రియ రోజువారి ప్రక్రియగా జరగాలన్నారు. రోగం వచ్చినప్పుడు మాత్రమే యోగ కాకుండా, రోగం రాకుండా యోగ చేసే విధానాన్ని ప్రజలందరూ అలవర్చుకోవాలని తెలియజేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి ఆర్.ఎస్.ఎస్. దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ ఎస్ భరత్ కుమార్ మాట్లాడుతూ యోగ శాస్త్రం భారతదేశానికి మన భారతీయ మహర్షుల అందించిన గొప్ప సంపత్తుగా ఆయన అబివర్ణించారు. ఇండియన్ యోగా అసోసియేషన్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ ప్రొ.డా.ఆర్. ఎలన్గోవన్ మాట్లాడుతూ యోగా ప్రక్రియను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ దైనందిన జీవితంలో అలవర్చుకోవాలన్నారు. శ్రీవెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రేణు దీక్షిత్ మాట్లాడుతూ ఆయుర్వేద శాస్త్రాన్ని, యోగశాస్త్రాన్ని కూడా పరస్పర సహ సహకారంతో అవగాహనతో ఆధునిక కాలంలో వివిధ రోగాలను నివారించవచ్చని వివరించారు. ఇంటర్నేషనల్ ఇన్వైటీ నేపాల్ సంస్కృత యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ కోఆర్డినేటర్ డా.ప్రేమ్ రాజ్ నౌపేయా మాట్లాడారు. వర్సిటీ వీసీ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ యోగశాస్త్రన్ని పతంజలి మహర్షి రచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు డాక్టర్ డి జ్యోతి యోగ విజ్ఞాన విభాగం అధ్యక్షులు డాక్టర్ ఆర్ లక్ష్మీనారాయణ, అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ టీవీ రాఘవాచార్యులు, ఇన్చార్జి రిజిస్టర్ ప్రొఫెసర్ ఆర్.జె.రమాశ్రీ విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, యోగ విభాగ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్షణ చట్టం తక్షణమే ఏర్పాటు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం రక్షణమే బీసీల సంరక్షణ కోసం బీసీల రక్షణ చట్టం అమలు చేయాలని, బీసీ కులగణన త్వరగా పూర్తిచేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా బీసీల అభివృద్ధికి నోచుకోకపోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ బీసీల్లో అనేక కులాలు ఎదుగుదలకు నోచుకోలేదన్నారు. నూతన ప్రభుత్వం బీసీ ఉద్యోగులపై వివక్షత చూపడం దారుణమని, బీసీలను ఒక పార్టీకి ఆపాదిస్తూ వారిపై కక్ష్య సాధింపు చర్యలకు పూనుకోవడం మంచిదికాదన్నారు. కక్ష్య సాధింపు చర్యలను వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి జిల్లాలో బీసీ స్టడీ సర్కిలతో ఏర్పాటు చేసి బీసీ విద్యార్థుల పోటీ పరీక్షలకు సన్నిద్ధమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ హాస్టల్స్ కు శాశ్వత భవనాలు ఏర్పాటు చేసి, హాస్టల్ విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, మంచి ఆహారం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీ బీసీ విద్యార్థి సంఘం నేతలు షణ్ముగ, పవన్ కుమార్, భార్గవ్ కుమార్, డాన్ ఎజ్రా, రామాంజి పాల్గొన్నారు.



## ప్రజా ప్రత్యక్ష సేవలో రెవెన్యూ శాఖ కీలకం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ కీలకమైందని తహసీల్దార్ కె.వి.ఆర్.వి ప్రసాద్ రావు అన్నారు. మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం మునుపు నుండే రెవెన్యూ శాఖ పుట్టుకొచ్చిందన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రతి కార్యక్రమానికి రెవెన్యూ శాఖతో ప్రతి వ్యక్తికి పుట్టుక నుండి మరణం వరకు రెవెన్యూ శాఖతో అనుసంధానం కలిగి ఉంటుందన్నారు. జనన ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం రెవెన్యూ శాఖ ద్వారానే పొందాల్సి ఉంటుందన్నారు.రైతులకు పట్టాదారు పాసుపుస్తకం, అడంగల్, 1బి,భూమి యెక్క చుట్టూ కొలతలు సంబంధించిన పత్రాలు ధ్రువీకరణ చేస్తూ ఎప్పటికప్పుడు రైతులకు సేవలందిస్తున్నామన్నారు. అనంతరం రెవిన్యూ శాఖలో ఉత్తమ ప్రతిభ కనపరచిన పదవీ విరమణ పొందిన గ్రామ రెవెన్యూ అధికారి యల్లసిరి బాల చంద్రా రెడ్డిని అలియాస్ (వేణురెడ్డి ), చాగణం రాజ్‌గోపాల్‌ని, మండలంలోని నందిమాల గ్రామానికి చెందిన రైతులు నల్లాడి హరినాథ్‌రెడ్డిని తహసీల్దార్ కెవిఆర్‌వి ప్రసాద్ రావు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, టీడీపి జిల్లా ఉపాధ్యక్షులు వేలురు మురళీ కృష్ణా రెడ్డి, టీడీపి సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి భాయ్, గ్రామ రెవెన్యూ అధికారులు రవి చంద్ర, సుధాకర్, వంశీ సర్వేయర్లు, తలారీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## గాలిభాను ప్రకాష్ కి పులిగోరు శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణ నాయుడు కుమారుడు, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కి తిరుపతి కోఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం పద్మావతిపురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చ అందించి శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు



**గూడూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేశారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు సతీ సమేతంగా గురువారం ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అమరావతి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఆమెను కలసి పాశం దంపతులు శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాక్షించారు.

## రాయతీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి



**గూడూరు, మేజర్‌న్యూస్:** రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయతీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు తానంకి నానాజీ కోరారు. గురవారం ఉదయం చిల్లకూరు సచివాలయంలో రాయతీ విత్తనాలను రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భసారం పరిరక్షణ, అదిక దిగుబడి పొందేందుకు పచ్చి రొట్ట విత్తనాలు ఉపయోగ పడతాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారి భవాని మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడి సాధించేందుకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని, కోరారు. రైతులు విధిగా భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు రెడ్డి, నాయకులు పట్టాభి రామిరెడ్డి, కొండ రామచంద్రారెడ్డి. ఏడిఏ గోపీనాయక్, వ్యవసాయ శాఖ సిబ్బంది శివ వ్యవసాయ శాఖ అధికారులు శంకర్, కిరణ్మయి రైతులు పాల్గొన్నారు. ఇదే సమయంలో నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, సచివాలయాల పరిధిలో విత్తన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం-తహశీల్దార్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారాలు చేస్తున్నట్లు వెదురుకుప్పం తహశీల్దార్ జయంత్ కుమార్ తెలిపారు. గురువారం వెదురుకుప్పం తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు రెవెన్యూ పరమైన సమస్యలు ఎదురైనప్పుడు వాటిని గ్రామస్థాయిలో అధికారులు పరిష్కరించాలని కోరారు. ప్రజలకు రెవెన్యూ సిబ్బంది బాధ్యతాయుతంగా సేవలు అందించాలని సిబ్బందికి తెలియజేశారు. అనంతరం రెవిన్యూ సిబ్బంది తహసిల్దారు జయంతి కుమార్, ఉపతాహసిల్దారు కోమలలను సత్కరించారు. కార్యాలయంలో స్వీట్లు పంచిపెట్టారు.



**తహశీల్దారు, డిటిలను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది**

## పిల్లలు ఉండాల్సింది పనిలో కాదు బడిలో



**గుడిపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో బుధవారం నాడు " నేను బడికి పోతా " అనే కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు పనిలో కాకుండా బడిలో ఉండాలని, చదువుకోవాల్సిన వయసులో పిల్లలు చదువు మానేసి కూలీ పనులకు వెళ్లి వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారని అటువంటి పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించదలిచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల తనిఖీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండ లం అమ్మపల్లి, కత్తెరపల్లి, గాజంకి రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయ శాఖ వ్యవసాయ శాఖ అధికారి హేమ హేమలత గురువారం తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రంలో, రిజిస్టర్లు పరిశీలించి, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పడని రైతులకు ఈ కేవైసీ చేయవలసిందిగా అందరి రైతు భరోసాసిబ్బందికి సూచించడమైనది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్ రద్దుతో వైద్య విద్యాను కాపాడాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎంటిఏ సంస్థ అవినీతికి పాల్పడుతూ లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతుందని, వెంటనే ఎన్టిఏను బహిష్కరించి, నీట్ ను రద్దుచేసి వైద్య విద్యను కాపాడాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎంఆర్ పల్లి సర్కిల్ నీట్ అవకతవకలుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున విద్యార్థులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, అధ్యక్షులు అక్బర్ మాట్లాడుతూ పారదర్శకంగా జరపాల్సిన ఎన్ టి ఏ లాంటి సంస్థలు కూడా లక్షల రూపాయలు ముడుపులు కోసం కక్కుర్తి పడి దేశ వైద్య విద్యను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. దీనికి కేంద్ర విద్యా శాఖ మంత్రి మౌనం తో ఈ అరాచకలను ఆపలేక చేతకానితనం ప్రదర్శిస్తుందాన్ని విద్యా శాఖ మంత్రి దర్మేంద్ర ప్రదన్ నైతిక భాధ్యత వహించి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. నీట్ రాసి డాక్టర్ చదువు చావాలని లక్షల మంది విద్యార్థుల ఆశలను, ఆశయలను నాశనం చేసిన ఘనత ఎంటిఏది అన్నారు. నీట్ ను రద్దు చేసి రాష్ట్రాల ఆధ్వర్యంలో నే ప్రవేశ పరీక్షలు నిర్వహించి సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని డిమాండ్ చేశారు. 24 లక్షల మంది వైద్య విద్యా ప్రవేశం కొరకు పరీక్షలు రాస్తే 720/720 మార్కులు 67 మందికి రావడం ఎలా సాధ్యమో ఎన్టిఏ అధికారులకే తెలియాలని, బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఇలాంటి ఘటనలు జరగడం సిగ్గు చేటన్నారు.




ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రంగప్ప మాట్లాడుతూ ఎన్ టి ఏ సంస్థ 30 లక్షలు రూపాయలు కు అమ్ముడు పోయి 24 లక్షల మంది విద్యార్థుల ఆశయాలను నాశనం చేసిందని, ఇలాంటి సంస్థల వల్ల విద్యా వ్యవస్థ భ్రష్టు పడుతుంది అని తక్షణమే రద్దు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఎన్ టి ఏ పరీక్షలు నిర్వహించే సంస్థ నుంచి దొంగలకు రహస్యంగా పరీక్ష ప్రశ్నల పేపర్ లీక్ చేసే సంస్థ గా మారిపోయిందిని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రమేష్ నాయక్, జిల్లా నాయకులు నాగేంద్ర, మౌనిక, భార్గవ్,శివ, బాల, సునీల్, సాయి పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో కోలాహలంగా కోలా ఆనంద్ పుట్టినరోజు వేడుకలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** భారతీయ జనతా రాష్ట్ర కార్యదర్శి. శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని మొదటగా శ్రీకాళహస్తీశ్వరా స్వామిని దర్శనం చేసుకుని, స్వామీ అమ్మవార్ల ఆశీస్సులు పొందిన తరువాత వేదపండితులు ఆశీర్వదించారు. తదుపరి ఆక్స్ఫర్డ్ డిగ్రీ కాలేజ్ లో అభిమానులు ఏర్పాటు చేసిన వేదిక నందు వివిధ ప్రాంతాలు నుంచి వచ్చిన నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు కలసి కోలా ఆనంద్‌కి ఘనంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం బీజేపీ నాయకులు, అభిమానులు, స్నేహితులు, ఎన్ డీ ఏ మిత్ర కూటమి పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. అందులో భాగంగా అనేక చోట్ల అన్నదాలు, విద్యార్థులకు పుస్తకాలు, పేదలకు బట్టలు దానధర్మాలతో, బాణాసంచాలతో ఆనందోత్సాహల మధ్య కోలాహలంగా కోలా ఆనంద్ పుట్టినరోజు వేడుకలు అతిపెద్ద స్థాయిలో ఘనంగా జరుపుకోవడమైనది. తొట్టంబేడు మండలం బసవయ్యపాలెం గ్రామంలో చొక్కాని రవిచంద్ర, బిందు రాయల సమక్షంలో, వి. ఎమ్. పల్లి చోటు సమక్షంలో, కె. ఎమ్, పల్లి లింగా బత్తిన గోపాల్, పాత బస్టాండ్ దగ్గర, పెద్ద గుడి కోనేటి అయ్యప్ప, బీపీ అగ్రహారం హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో, ఏపీ సీడ్స్ రెడ్డి నందు ఈశ్వర్ రెడ్డి, మునెయ్య, గురవయ్య ఆధ్వర్యంలో లోబాయిలో పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో, సాలిపేట షణ్ముగం, సోమశేఖర్, వరుణ్ ఆధ్వర్యంలో, రాజీవ్ నగర్, మంచినీళ్ల గుంట, వివెంసి సర్కిల్, కార్గిల్ సెంటర్, బహదూర్ పేట, కుమారస్వామి తిప్ప, బజార్ వీధి, తీరు వీధి, వైస్సార్ సెంటర్, అంకమ్మగుడి, సంతమైదానం, డిగ్రీ కాలేజ్, ఆర్టీసీ బస్టాండ్, అనేకానేక ప్రదేశాలలో కోలాహలంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, జనసేనా నాయకులు విజయ్ కుమార్ మిత్రబృందం, తెలుగు దేశం నేతలు. కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## మహిళలకు చీరలు పంపిణీ

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణం లోని బాలాజీ నగర్ లోని ప్రగతి సేవా సంస్థ కార్యాలయం లో ప్రగతి సేవా సంస్థ ఉపాధ్యక్షులు బండి ధనుంజయ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అనంతరం 50 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలన్నారు. సంస్థ సభ్యుల సహకారంతో తమ సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలోట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు,రామకృష్ణ,కార్యవర్గ సభ్యులు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వాచ్ షాప్ రాము,వెంకట కృష్ణయ్య, శ్యామ్,డీన్ శ్రీహరి,పిల్లిల శీను,సంచి ముని ప్రసాద్, నాగరాజు, కృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**గూడూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు, జోరుగా పుస్తకాల అమ్మకాలు విక్రయించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఉప విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన బీజేవైఎం నాయకులు మనోజ్ కుమార్ మాట్లాడు తూ గూడూరు డివిజన్ పరిధిలో ప్రైవే టు, కార్పొరేట్ పాఠశాలలో కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ, పుస్తకాలు అమ్ముతూ తల్లిదండ్రులను ఇబ్బంది ఇబ్బంది పెడుతున్నట్లు పేర్కొన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలపై కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం గూడూరు నగర అధ్యక్షులు శివశంకర్, చిల్లకూరు నగర అధ్యక్షులు కమల్ ప్రదీప్ నవీన్ తదితరు పాల్గొన్నారు.

## వృక్షో రక్షితి రక్షితః



**గంగవరం మేజర్‌న్యూస్ :** పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది సహకారం తో గంగవరం మండలం జి.ఎల్.ఎస్.ఫామ్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్ళై, కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా మొక్కలు నాటడం వల్ల సులభంగా బ్రతికి మొక్కలు పెంపు అవుతాయన్నారు. అడగ్గానే మామడుగు నర్సరీ నుండి మొక్కలు అందజేసిన అటవీ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖాధికారి శివన్న, పలమనేరు పరిరక్షణ సమితి గౌరవాధ్యక్షులు ఆనందబాబు, సేవారత్న శ్రీపురం సీతారామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెంగప్ప, ఉపాధ్యాయులు ప్రతాప్, పట్టాభి, దుర్వాసులు, రమణ, మల్లిచెట్ల దేవేంద్ర పి పి ఎస్ సభ్యులు విజయకుమార్, పాన్ముడి, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకరణలో ప్రసన్న వేంకటేశ్వరుడు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన గురువారం ఉదయం శ్రీరాజమన్నార్ అలంకారంలో శ్రీనివాసుడు కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహన సేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీప్రసన్న వేంకటేశ్వరుడు నాలుగో రోజు ఉదయం కల్పవృక్ష వాహనంపై దర్శనమిస్తూ కల్పవృక్షం ఇవ్వలేని ధర్మమోక్షాల్ని కూడా నేను అనుగ్రహిస్తానని నిరూపిస్తున్నారు. కల్పవృక్షాలు లోకాతీతమైన ఏ ఫలాన్నయినా ఇస్తాయి. ఇవి కోరుకునే వారి తెలివిని బట్టి లభిస్తాయి. ఈనాటి వాహనమైన కల్పవృక్షం ఐదు కల్పవృక్షాల ఏకరూపం. అన్ని కల్పవృక్షాలిచ్చే ఫలాలు శ్రీవారే ఇస్తారు. శ్రీదేవి, భూదేవి ఇహలోక ఫలాలిస్తారు. శ్రీవారు దివ్యలోకఫలాలు, ముక్తిని ప్రసాదిస్తారు. కనుక కల్పవృక్ష వాహనోత్సవ సేవ ఇహపరఫల ఆనంద దాయకం. అనంతరం ఉదయం 10 గంటల నుండి స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్ళతో అభిషేకం చేశారు. అలాగే సాయంత్రం 4:30 నుండి 6:30 గంటల వరకు శ్రీవారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు సర్వభూపాలవాహనంపై శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ వాహన సేవలో ఆలయ ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణభట్టార్ సూర్యకుమార్ ఆచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో
# మద్యపానం, ధూమపానం నిషేధం
### ఎవరైనా అతిక్రమిస్తే, కఠిన చర్యలు తప్పవు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** బహిరంగంగా మద్యం సేవించే ప్రాంతాలను గుర్తించి, పంచాయతీ రాజ్/ మున్సిపల్ శాఖల సిబ్బంది సహకారంతో స్వయంగా పోలీసులు శుభ్రం చేయించారు. శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు స్వయంగా బహిరంగంగా మద్యపానం సేవించే ప్రదేశాలలో పరిశీలించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించడం, ధూమపానం తాగడం పూర్తిగా నిషేధం విధించాలని, దీనిని అమలు చేయాలని, ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎస్హెచ్వోలు తమ పరిధిలోని బహిరంగంగా మద్యం సేవించే ప్రదేశాలను గుర్తించి, పంచాయతీరాజ్ మరియు మున్సిపాలిటీ శాఖల సిబ్బంది సహకారంతో క్షేత్రస్థాయిలో స్వయంగా పోలీసులు బహిరంగంగా మద్యం సేవించే ప్రదేశాలను పరిశీలించారు. అయితే శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు స్వయంగా బహిరంగంగా మద్యపానం సేవించే ప్రదేశాలలో తనిఖీ చేసినారు. ఫలితంగా బహిరంగంగా మద్యం సేవించే ప్రదేశాలు కనుమరుగై ప్రజలు బహిరంగంగా మద్యం సేవించకుండా ఉండడం వలన కొంతమేర నేరాలు తగ్గుముఖం పడతాయని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటాద్రి ఎస్బి, ఉమామహేశ్వర్ రెడ్డి శ్రీకాళహస్తి, శ్రీకాళహస్తి సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, శ్రీకాళహస్తి మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రసాదరావు సేవలు సమాజానికి అవసరం
### దగ్గుమళ్ళను ఘనంగా సత్కరించిన ఇన్కమ్ టాక్స్ గెజిటెడ్ అసోసియేషన్ సభ్యులు





**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా రెండు లక్షల 20 వేలకు పైచిలుకు మెజారిటీతో గెలుపొందిన దగ్గుమళ్ళ ప్రసాదరావు సేవలు సమాజానికి అవసరమన్నారు. ఇన్కమ్‌టాక్స్ గెజిటెడ్ అసోసియేషన్ సభ్యులు, కర్ణాటక, గోవా యూనిట్ ఆధ్వర్యంలో గురువారం గోవాలో ఇన్కమ్ టాక్స్ గెజిటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు హాజరయ్యారు.

ఆయన్ను కర్ణాటక, గోవా యూనిట్‌కి సంబంధించిన ఇన్కమ్ టాక్స్ గెజిటెడ్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించి, ఐఆర్ఎస్ ఆఫీసర్‌గా దేశానికి అందించిన సేవలను, దగ్గు మళ్ళ ప్రసాదరావు సామాజిక స్ఫూర్తిని కొనియాడారు. సమర్థవంతమైన ఆఫీసర్‌గా ప్రసాద్‌రావుకి పేరు ప్రఖ్యాతు లు ఉన్నాయని, ఈ నేపథ్యంలో చిత్తూరు పార్లమెంట్ ప్రజలు ఆయన్ను భారీ మెజారిటీతో గెలిపించి, చిత్తూరు ఉమ్మడి జిల్లాలకు సేవలందించే అవకాశం కల్పించడం అభినందనీయం అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలసిన ఎమ్మెల్యే ఆరణి కుటుంబం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆయన తనయులు ఆరణి మదన్, జగన్, డిఎ శ్రీనివాసులతో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రికి శ్రీవారి ప్రతిమ తీర్థప్రసాదాలను అందజేసి అభినందనలు తెలిపారు.




జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116


# తెప్పపై శ్రీపద్మావతి అమ్మవారి అభయం
### గజవాహనంపై కటాక్షించిన సిరిలతల్లి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి తెప్పోత్సవాల్లో గురువారం అమ్మవారు తెప్పపై విహరించి భక్తులకు అభయమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, సహస్రనామార్చన, నిత్యార్చన నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు పద్మ పుష్కరిణి వద్ద గల నీరాడ మండపంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు తెప్పోత్సవం వైభవంగా జరిగింది. ఇందులో అమ్మవారు ఐదు చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం సిరులతల్లి గజవాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. తెప్పోత్సవాల్లో ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్, సూపరింటెండెంట్ మధు, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్, గణేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.








# నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

- జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** యోగాతో లభించే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్య ప్రయోజనాలను ప్రోత్స హించడానికి జూన్ 21 న శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవంను పుర స్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చిత్తూరు పి వి కె ఎన్ గ్రౌండ్‌లో ఉ. 7 గంటలకు యోగా దినోత్సవంను నిర్వ హించ నున్నట్లు జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ వారి సిబ్బంది తో తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



విద్యా సమాగ్రి పంపిణీ చేస్తున్న విజయ్ బాబు

## సరస్వతమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు విద్యా సమాగ్రి పంపిణీ

**పుత్తూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు మాతృమూర్తి పోతుగుంట సరస్వతమ్మ జ్ఞాపకార్థం గురువారం తన సొంత గ్రామం చిన్నరాజుకుప్పం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. పెన్సిళ్ళు, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. అలాగే పాఠశాలకు ఒక బీరువా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రకటించినట్టుగా తన సొంత గ్రామాభివృద్ధికి కట్టుబడి వున్నానని అందులో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు సహాయం చేయడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ఇ. రవినాయుడు, పరమేశ్వర మంగళం ఎంపీటీసీ శ్రీజ బాలాజీ నాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ధనపాల్, తెలుగుదేశం నాయకులు దాసరి విజయ్ చౌదరి,రమేష్ నాయుడు, అజయ్ చౌదరి, చంద్ర యాదవ్, మేఘనాథ్, మనీ, చినరాజుకుప్పం గ్రామ ప్రజలు ఎన్ ఆదికేశవ నాయుడు, గోవర్ధన్ నాయుడు, రూపేష్, చిన్న పాప సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని తయ్యూరు పంచాయతీ కార్యదర్శి జోష్ణ అన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జోష్ణ తయ్యూరు సచివాలయం పరిధిలోని గ్రామాలలో విస్తృతంగా పర్యటించి విద్యార్థి తల్లిదండ్రులకు చదువు యొక్క ఆవశ్యకతను తెలియజేసి బడి ఈడి పిల్లలు బడిలోనే ఉండాలని పనికి వెళ్లరాదని విద్యార్థుల తల్లిదండ్రులు సూచించారు. విద్యార్థులకు అవసరమైన వనరులను ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తా ఉందన్నారు. పేదరికం ని జయించాలంటే విద్యతోనే సాధ్యం అని అన్నారు. అనంతరం పెద్దతయ్యూరు గ్రామంలో బడి ఈడుకొచ్చిన ఏడు మంది విద్యార్థులు గుర్తించి పాఠశాలలు చేర్పించారు. ఈ కార్యక్రమానికి సచివాలయం సిబ్బంది ఉమాదేవి, ఉషారాణి, తదితరులు ఉన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



**రామచంద్రపురం మేజర్‌న్యూస్:** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయవేలు అన్నారు. గురువారం స్థానిక ఆర్సి పురం ఎస్టీ కాలనీలో నేను బడికి పోతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మ కండ్రిగ ఉన్నత పాఠశాల నుంచి ఆర్సి పురం ఎస్టీ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 6%-%14 ఏళ్ల పిల్లలందరూ బడుల్లోనే ఉండాలని చెప్పారు. డ్రాపౌట్ పిల్లలను తిరిగి స్కూళ్లలో చేర్పించాలన్నదే నేను బడికి పోతా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆర్సిపురం ఎస్టీ కాలనీలో ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. పిల్లలను బడిలో చేర్పించడం ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం బడికి పంపుదామని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడుల్లో స్టూడెంట్ కిట్లు, నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాగ్దేవి, ఉపాధ్యాయులు, సీఎంఆర్టీలు, పాల్గొన్నారు.

# బీమా ఇన్సూరెన్స్ పాలసీతో కార్మికుడికి భరోసా

## మెకానిక్స్ యూనియన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి



సమావేశంలో మాటాడుతున్న కెశ్వన్ టీవీఎస్ పోరూం డిఎం వెంకటరమణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మెకానిక్ వృత్తే కుటుంబ జీవనాధారంగా నిరంతరం శ్రమిస్తున్న ప్రతి మెకానిక్ కార్యకుడికి పోస్టల్ విభాగం రూ.10లక్షలతో భీమా ఇన్సూరెన్స్ వారి కుటుంబానికి భరోసా ఇవ్వనున్నట్లు తిరుపతి టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి తెలిపారు. తిరుపతి టూవీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం గాంధీ భవన్ ఆవరణలో నెలవారి అసోసియేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యుల భవితకు భరోసా కల్పించడమే లక్ష్యంగా అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. మెకానిక్స్ ప్రమాద నేపథ్యంలో వారికి ఆర్థిక సాయం అందిస్తూ చేయూతనివ్వడం జరుగుతోందన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను సైతం అర్హులైన కార్మికులందరూ అందించేలా చర్యలు తీసుకుంటూ వారి అభ్యున్నతికి తోడ్పడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం కార్మికుడితో వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో రూ.10లక్షల భీమా ఇన్సూరెన్సు అందించేందుకు అసోసియేషన్ ముందడుగు వేసిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి నెల 30 మంది మెకానిక్ కార్మికులు చొప్పున 150 మందికి ఏడాదికి రూ.799లు ఇన్సూరెన్స్ అసోసియేషన్ చెల్లిస్తుందని తెలిపారు. మెకానిక్ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న అసోసియేషన్కు మెకానిక్స్ సభ్యులందరూ సహకారం అందించాలని కోరారు. అనంతరం కేశ్వన్ టీవీఎస్ షోరూం డిఎం వెంకటరమణ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక టెక్నాలజీతో సరికొత్త వాహనాలు మార్కెట్ లోకి వస్తున్న నేపథ్యంలో మెకానిక్ కు కొత్త ఎలక్ట్రిక్ వాహనాల ఫ్యూచర్స్పై అవగాహన ఎంతో అవసరమన్నారు. ఈ నేపథ్యంలో తమ షోరూం ఆధ్వర్యంలో మెకానిక్ కార్మికులందరికీ మార్కెట్లోకి కొత్తగా వస్తున్న కొత్త ఫ్యూచర్స్ ఎలక్ట్రికల్ వాహనాలపై అనుభవజ్ఞులైన వారిచే అవగాహన సదస్సుల ద్వారా మెకానిక్స్ కు శిక్షణ కల్పిస్తామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని మెకానిక్ కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తిరుపతి టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మల్లేశ్వరన్, కార్యదర్శి జలంధర్, ఉపాధ్యక్షుడు ప్రభు, సహాయ కార్యదర్శి గురు ఆచారి, కోశాధికారి బాబు, కమిటీ ఇన్చార్జ్ సోము, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు, మెకానిక్ కార్మికులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం విజయవంతం




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ విభాగం ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో గురువారం విజయవంతంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి దివంగత నేత జాతీయ స్థాయి నాయకులు కీశే తారకనాథ్ 20వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంను స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ ప్రారంభించారు. ముందుగా తారకనాథ్ చిత్రపటానికి ఉద్యోగులతో కలిసి డాక్టర్ ఆర్ వి కుమార్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్వాహకులు స్విమ్స్ రూప కులపతి డాక్టర్ ఆర్ వి కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని స్విమ్ బ్లడ్ బ్యాంక్ విభాగాధిపతి డాక్టర్ శ్రీధర బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో స్వీమ్స్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొని 104 మందికి బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించగా 81 మంది వ్యక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డా? సురేష్ బాబు, డా? ప్రవీణ్, డా? ప్రశాంత్, టెక్నిషియన్ ఆర్.ఇ.పురుషోత్తం రెడ్డి. నర్సింగ్ సిబ్బంది, స్టూడెంట్స్ తో పాటు నిర్వాహకులు కె.వి.ఎస్.ఎన్. మూర్తి, డిప్యూటి జనరల్ సెక్రటరీ, ఎస్.బి. ఐ యూనియన్ అమరవతి సర్కిల్, తిరుపతి. వి.వి.ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్, కె. గిరిధర్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ, ఎం.వి.రాజు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ, జి. లేఖ మీనన్ డిప్యూటి జనరల్ మేనేజర్ బి.ఓ ఎ.ఓ. తిరుపతి శాఖ పాల్గొన్నారు.

## అమర్నాథ్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### పలమనేరు నియోజకవర్గ కార్యకర్తల ఆవేదన నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్లిన టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు త్యాగరాజు



**వి.కోట మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా వి.కోట మండలం మీరు మాకు విద్యాశాఖ మంత్రి కావడం మాకు చాలా సంతోషం, మా అదృష్టం కానీ మా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని మంత్రిగా చూడాలనే మా కోరిక నెరవేరకపోవడంవల్లా మా నియోజకవర్గ కార్యకర్తలు చాలా నిరుత్సాహంగా ఉన్నారని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు వి.త్యాగరాజు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి తెలియజేశారు అమర్ అన్న గతంలో మీరు చేపట్టిన యువగళం పాదయాత్రలో రాయలసీమ మొత్తం మీ వెంట ఉన్నారని కుప్పం నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల సమయంలో ఆయన ఇచ్చిన ధైర్యాన్ని గుర్తు చేశారు మా కోరిక నెరవేరాలని మా నియోజకవర్గ కార్యకర్తలు తిరుమలకు పాదయాత్ర కూడా చేశారని తమ కుటుంబంలో సొంతవాళ్లు పార్టీకి దూరమైనా పార్టీనే తన కుటుంబంగా భావించి ఆయన మాకందరికీ అండగా నిలిచారని ఆ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో మీరు మా అందరి ఆవేదనను అర్థం చేసుకుని మా అందరి కోరిక నెరవేర్చాలని పలమనేరు నియోజకవర్గ కార్యకర్తల తరపున కోరి విన్నపించుకున్నట్లు తెలియజేశారు.

## గంగ జాతరలో అంబిలి తాగి

# 50 మందికి అస్వస్థత

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** పాలసముద్రం మండలం పాలసముద్రం గ్రామంలో గత మంగళవారం గంగమ్మ జాతర నిర్వహించారు. జాతరలో అంబలి తాగి 50 మందికి అస్వస్థత వాంతులు విరేచనాలు జ్వరం ఎక్కువ కావడంతో నిన్న రాత్రి పాల సముద్రం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళారు. తాగునీరు కలుషితమా లేక ఫుడ్ పైజన్ వేరే ఏదైనా కారణమా అని పరిశీలిస్తున్న మండల అధికారులు. అస్వస్థకు గురైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర డాక్టర్‌కు, అధికారులకు ఆదేశాలు. అస్వస్థకు గురైన వారికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉదయం మెరుగైన చికిత్స అందించారు.

